మహిళలకు మార్గదర్శి..

## అభ్యున్నతికి దారిచూపిన ధీర వనిత

అసమానతలపై పోరాటం చేసిన వీరనారి సావిత్రి బాయి పూలేకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు నివాళి




# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 4 జనవరి 2025 | ■ 10 పేజీలు




# భైంసాలో ఎట్లా ఉంటవో చూస్తా..!

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

9

- ■ తప్ప తాగి గెజిటెడ్ హెచ్ఎంపై చిందులు వేసిన ఉపాధ్యాయ సంఘ నేత
- ■ ఆ రాత్రి భయం భయంతో బిక్కు బిక్కుమంటూ గడిపిన హెచ్ఎం
- ■ సర్వీస్ సర్టిఫికెట్ జారీకి అర్థరాత్రి బెదిరింపులు ■ నిర్మల్ జిల్లా భైంసాలో ఘటన

పవిత్ర ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఆ వృత్తికే కళంకం తెచ్చే విధంగా ప్రవర్తించాడు ఒక ప్రబుద్ధ ఉపాధ్యాయుడు. సభ్యసమాజం ముందు తలదించుకునేలా అర్థరాత్రి సమయంలో తప్ప తాగిన మైకంలో ఆ ఉపాధ్యాయుడు వీధి రౌడీల ప్రవర్తిస్తూ ఒక గెజిటెడ్ హెడ్మాస్టర్‌పై విరుచుకుపడి కొట్టినంత పని చేశాడు. ఉపాధ్యాయుడే కాదండోయ్ బాబు... ఈయన గారూ... ప్రముఖ ఉపాధ్యాయ సంఘానికి ప్రధాన బాధ్యతల్లో కూడా కొనసాగుతు న్నాడు. హెచ్ఎంతో ఏదైనా అవసరం ఉంటే కార్యాలయ పని వేళల్లో వెళ్లి ఆ పనిని చేయించుకోవాల్సిన పద్ధతిని మరచి తాగిన మైకంలో ఒక రౌడీలా రెండు రోజుల క్రితం రాత్రి 11 గంటలకు హోటల్లో టీ తాగుతున్న హెచ్ఎంపై చిందులు వేస్తూ బెదిరించాడు. తనకు సంబంధించిన ఉపాధ్యాయుడి సర్వీస్ ధ్రువీకరణ పత్రంపై సంతకం చేయాలంటూ దబాయించడం, సంతకం చేయకపోతే నువ్వు ఎట్లా ఉద్యోగం చేస్తావో, భైంసాలో ఎట్లా ఉంటవో చూస్తాని దురుసుగా ప్రవర్తించాడు. ఉన్నతాధికారులు ఈయన గారిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




భారీగా తరలివచ్చి..

## అర్జీలు అందజేసి

- ■ ఎస్సీ వర్గీకరణపై అర్జీలు స్వీకరించిన కమిషన్ ప్రతినిధి
- ■ దరఖాస్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..
- ■ ఎస్సీ కమిషన్ సభ్యుడు షమీమ్ అక్తర్, శ్రీధర్..
- ■ రాష్ట్రంలోనే అత్యధికంగా వెయ్యికిపైగా దరఖాస్తులు
- ■ వర్గీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా అభిప్రాయాలు
- ■ మాల, మాదిగల పోటాపోటీ నినాదాలతో ఉద్రిక్తత

ఎస్సీ వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం చేసేందుకు గాను రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ శుక్రవారం ఆదిలాబాద్ జిల్లాలో బహిరంగ విచారణ చేపట్టింది. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన అభిప్రాయ సేకరణ నిర్వహించింది. నాలుగు జిల్లాల నుంచి మాల, మాదిగ ఉపకులాలకు చెందిన సాధారణ ప్రజలతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, కుల సంఘాల ప్రతినిధులు భారీగా తరలివచ్చారు. దీంతో కలెక్టరేట్ ప్రాంగణమంతా జాతరను తలపించింది. చైర్మన్‌కు వినతిపత్రాలు అందజేసిన ఆయా వర్గాల వారు ఎస్సీ వర్గీకరణపై అనుకూలంగా, వ్యతిరేకంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు.

-ప్రభాతసమారం, ఆదిలాబాద్

వివరాలు 9లో



# చలిగింత

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యల్పం


- ■ రెండు రోజులుగా మళ్లీ చలితీవ్ర ■ గజగజ వణుకుతున్న ఏజెన్సీ ప్రాంతాలు
- ■ గిన్నెధర, సిర్పూర్(యూ)లో 6.5డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు ■ జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యులు

పడియోరుకు

10లో

## వేళాయే..

- ■ జాతర ప్రచార రథం షురూ ■ సంప్రదాయ పూజలతో ప్రారంభం
- ■ కేస్లాపూర్‌లో ఆరాధ్య దైవం నాగోబాకు మెస్రం వంశీయుల పూజలు
- ■ 28న నాగోబాకు గంగాజలంతో మహాపూజ



గన్నీసంచుల గోదాంలో

## భారీ అగ్ని ప్రమాదం

సుమారు రూ.25లక్షల ఆస్తి నష్టం



వివరాలు 2లో

జూడాల సమస్యలు

## పరిష్కరిస్తాం


- ■ మెడికల్ కాలేజీని సందర్శించిన వైద్య విద్య శాఖ డైరెక్టర్
- ■ రెండు రోజులుగా విద్యార్థుల ఆందోళన
- ■ హామీతో ఆందోళన విరమించిన వైద్య విద్యార్థులు

ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు శుక్రవారం రెండో రోజు ఆందోళన చేపట్టారు. ఆందోళన ఉద్రుతం కావడంతో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్ డాక్టర్ ఎన్.వాణి సందర్శించి రెండు గంటల పాటు విద్యార్థులతో చర్చించి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.



# 'పది'లో వంతశాతం ఉత్తీర్ణత సాధించాలి

**కేజీబీవీ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతో గూగుల్ మీట్‌లో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతి పరీక్షల సన్నద్ధతపై శుక్రవారం సంబంధిత కేజీబీవీ, హైస్కూల్, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ రాజర్షి షా గూగుల్ మీట్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. మధ్యాహ్నం భోజనం పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత, షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ప్రత్యేకంగా రూపొందించిన అభ్యాస దీపికలు ఫాలో అవుతున్నారా లేదా అంశాలపై సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు మార్చి, ఏప్రిల్ నెలలు 'పరీక్షా' కాలం. ముఖ్యంగా చాలా మందిలో తీవ్ర ఆందోళన, ఒత్తిడి నెలకొనే అవకాశం ఉంటుందని, 'బాగా చదవాలి.. రాయాలి', మంచి మార్కులు సాధించాలనే ఆలోచన నిద్రను కూడా దూరం చేస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో వారికి మనో నిబ్బరం కలిగించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పైనే ఉంటుంది కనుక ఉత్కంఠ, ఉద్వేగాలకు లోను కాకుండా అవగాహన కల్పిస్తే, ఈ సమయాన్ని సులువుగా దాటే వీలుంటుందని అందుకు మండల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు వచ్చే ఈ రెండు నెలలు చాలా జాగ్రత్తగా ఉండి విద్యార్థులకు అవగాహన కల్పించి మంచి మార్కులు సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి రోజు విద్యార్థులు ఎంత మంది హాజరవుతున్నారు, గైర్హాజరయ్యారు, ప్రతీ సబ్జెక్టుల్లో విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలు ఏ విధంగా ఉన్నాయి, తదితర అంశాలపై అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గైర్హాజరైన వారి పై ప్రత్యేక దృష్టి సారించి, హెమ్ విసిట్ చేయాలని, ఏ,బీ, సీడీలుగా విభజించి అడప్ చేసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, తెలియని సబ్జెక్టుల పై అవగాహన కల్పించాలని, విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఈ రెండు నెలలు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివేలా చూడాలని అన్నారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధిస్తే ముందుకు వెళతారని, ప్రతిరోజూ ఉదయం 4.00 గంటలకు సాయంత్రం చదువుకోవాలని, త్వరలోనే తల్లిదండ్రులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి సెలవులు పూర్తికాగానే పాఠశాలకు రావాలని, సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. దాతల సహకారంతో సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం మెనూలో ఎలాంటి సమస్యలు రావద్దని, కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని, ఆహార భద్రత కమిటి పర్యవేక్షించాలని, మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి, విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అత్యధిక వెయిటేజీ ఉండే అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటి నుంచే ప్రాక్టీస్ ఆధారిత ప్రిపరేషన్‌కు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అవగాహన, ప్రతిస్పందన, స్వీయ విశ్లేషణ నైపుణ్యాలు పెంచుకోవాలని, మ్యాథమెటిక్స్, సైన్స్ సబ్జెక్ట్‌లకు సంబంధించి బేసిక్ కాన్సెప్ట్స్ ఆధ్యయనం చేయాలన్నారు. ప్రతి అంశాన్ని సొంతంగా విశ్లేషించే విధంగా ప్రాక్టీస్ చేయాలి అందమైన రాత ఉండాలి పదాలు,పేరాల మధ్య తగినంత నిడివి పాటించాలని, గొలుసుకట్టు రాతలు, అక్షరం పై మరో అక్షరం రాయకూడదన్నారు. పెన్ను, పెన్సిల్ పట్టుకునే విధానం చక్కగా ఉండాలని, అక్షరదోషాలు లేకుండా సరిచూసు కోవాలని సూచించారు. విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. గూగుల్ మీట్‌లో డీఈఓ ప్రణీత, కేజీబీవి కో ఆర్డినేటర్, ఉపాధ్యాయులు అజయ్, బిసి వెల్ఫేర్ రాజలింగు ఉన్నారు.

## లక్ష్మీదేవికి గోదావరి జలాలతో అభిషేకం



**జన్నారం, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి గ్రామస్థులు, గోదావరి జలాలతో శుక్రవారం అభిషేకం చేశారు. ప్రతి పుష్య మాసంలో అమ్మవారికి గోదావరి జలాలతో 7 వారాలపాటు జలాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇందులో భాగంగా ఆ గ్రామానికి చెందిన ఆర్టీసీ కుటుంబాలు, భక్తులు సమీప గోదావరి నదికి వెళ్లి బిందెలతో గోదావరి జలాలను తీసుకువచ్చి మహాలక్ష్మి అమ్మవారికి జలాభిషేకం చేశారు. అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## నాగోబా జాతరకు ముహూర్తం ఖరారు

**ఇంద్రవెల్లి, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
దేశంలోనే రెండో అతిపెద్ద ఆదివాసీ గిరిజన నాగోబా జాతరకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 28న మహాపూజతో జాతర ప్రారంభం కానున్నట్టు మెస్రం వంశీయులు పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో ప్రతి ఏడూ వచ్చే పుష్య అమావాస్య రోజున జాతర ప్రారంభమవుతుంది. అప్పటి నుంచి 5 రోజుల పాటు జాతర ఘనంగా జరుగుతుంది. ఈ జాతరలో కీలమైన మూడోరోజు నిర్వహించే గిరిజన దర్బార్ ఈ నెల 31న జరగనుంది. జాతర ఏర్పాట్లకు సంబంధించి గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఉట్నూరు ఐటీటీఏ పీవో ఖుష్బూగుప్తా, ఎస్పీ గౌష్ ఆలం, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ ఇతర అధికారులు కేస్లాపూర్‌లో సమావేశమయ్యి, చర్చించారు. ఈసారి రాష్ట్ర, జాతీయ స్థాయి నేతలను జాతరకు ఆహ్వానించాలని నిర్ణయించారు. జాతర పూర్తయ్యే వరకు కేస్లాపూర్ చుట్టుపక్కల 5 కి.మీ.ల పరిధిలో మద్యం విక్రయాలపై నిషేధం విధించనున్నారు. నెలవంక దర్శనమివ్వడంతో ఏడు రోజుల పాటు సాగే ప్రచార రథం శుక్రవారం కేస్లాపూర్‌లో బయలుదేరనుంది.



## పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

**మంచిర్యాల, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత ఫౌండేషన్ శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1, 2, 3, 4, కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు అనుభవజ్ఞులైన శిక్షకులతో 4 నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ అందించడం జరుగుతుందని, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సికులు) తమ దరఖాస్తు తో అవసరమైన ధృవపత్రాలు జతపరిచి ఈ నెల 10వ తేదీలోగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మొదటి అంతస్తు ఎఫ్-5 లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో పని వేళల యందు అందించాలని తెలిపారు. ఇతర వివరాలకు 90631 55001 నంబర్లో సంప్రదించవచ్చని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అసమానతలపై పోరాటం చేసిన వీరనారి సావిత్రి బాయి పూలే



**జన్నారం, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
దళిత బహుజన స్త్రీ జనోద్ధారణ మహిళా విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే భారత దేశ చరిత్రలో ఇప్పటికీ మరచిపోలేని పేరు ఉద్యమకారుని, ఉపాధ్యాయురాలు, రచయిత్రి సంఘ సంస్కర్త, అనగదొక్కబడిన వర్గాలు ముఖ్యంగా మహిళ సాధికారత కొరకు దళితుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆ మహా నాయకురాలు అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, కనికరపు అశోక్, జిల్లా కమిటీ సభ్యులు లింగన్న, సిపిఎం మండల కమిటీ నాయకులు, బుచ్చయ్య, లక్ష్మణ్, రాజన్న, రాజన్నలు పాల్గొన్నారు.

## జగదాంబ దేవిని దర్శించుకున్న బోథ్ ఎమ్మెల్యే

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 3 (ప్రభాత సమాచారం)**
సోనాల మండలంలోని పార్డి బి గ్రామంలోని శ్రీ జగదాంబ దేవి జాతరలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి ఆలయంలో పూజలు చేశారు. ఆలయ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. బంజారా సాంప్రదాయం ప్రకారం భోగ్ సమర్పించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడు తున్న గ్రామస్తుల ను ఎమ్మెల్యే అభినందించారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.



## గన్నీ సంచుల గోదాంలో భారీ అగ్ని ప్రమాదం

**బెల్లంపల్లి, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాల్ టెక్స్ ఏరియాలో అర్ధరాత్రి అక్షర ఎంటర్ప్రైజెస్ గన్ని సంచుల గోదాంలో భారీ అగ్ని ప్రమాదం కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి. అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ తో ఈ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సంఘటనలో సుమారు రూ .25 లక్షల ఆస్తి నష్టం జరిగిందని యజమాని శ్రీధర్ తెలిపారు. షార్ట్ సర్క్యూట్ తో గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మిర్చి రైతులకు అమ్మకానికి సిద్ధంగా ఉన్న గన్ని సంచులు, సంచులు కుట్టే మిషన్ అగ్నికి ఆహుతి అయింది. మంటలు చెలరేగానే గోదాములో నిద్రిస్తున్న గన్ని సంచులు కుట్టే బీహార్ కార్మికులు మంటలను భయంతో బయటకు పరుగులు తీశారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



- 13వ బెటాలియన్లో నిర్వహించిన దీక్షాంత్ పరేడ్‌లో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- పోలీసు వ్యవస్థకు కానిస్టేబుళ్లు పునాది లాంటివారు
- బెటాలియన్ కమాండెంట్ వెంకట్రాములు
- శిక్షణ పూర్తి చేసుకున్న 548 మంది ఎస్‌సిటిపిఎస్‌లు
- ఆకట్టుకున్న పోలీసు సాహస విన్యాసాలు..

# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనది








**మంచిర్యాల, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమైనదని, ఆపదలో ఉన్న సమయంలో ప్రజలకు గుర్తు వచ్చేది పోలీసులు మాత్రమేనని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల 13వ బెటాలియన్లో నిర్వహించిన దీక్షాంత్ పరేడ్‌కు కమాండెంట్ వెంకట్రాములు, డి.సి.పి. భాస్కర్, అదనపు డి.సి.పి. రాజు, అసిస్టెండ్ కమాండెంట్స్ ఆర్. నాగేశ్వర్రావు, టి. కాళిదాస్, యు.ఎం.ఓ. టి. సంతోష్ సింగ్, ఎ.ఓ. ఉమేష్ కుమార్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం. ఎల్.వి.సూర్యనారాయణలతో కలిసి





హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ సేవలో పోలీసులు ప్రధాన భూమిక పోషిస్తారని, శాంతిభద్రతల పరిరక్షణలో అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తారని అన్నారు. పోలీసులకు ప్రత్యక్ష సేవ చేసే అవకాశం ఉంటుందని, పోలీసు శాఖకు సమాజంలో ప్రత్యేక గౌరవం ఉంటుందని, ఆపదలో ముందు గుర్తు వచ్చే పోలీసు మాత్రమేనని అన్నారు. విధి నిర్వహణలో కుల, మత, వర్గాలకు అతీతంగా విధులు నిర్వహిస్తారని, ప్రజల రక్షణకు అహర్నిశలు కృషి చేస్తారని, పోలీసు వ్యవస్థకు కానిస్టేబుల్ పునాది లాంటివారని అన్నారు. కమాండెంట్ మాట్లాడుతూ 548 మంది ఎస్.సి.టి.పి.ఎస్.లు శిక్షణ పూర్తి చేసుకొని 100 శాతం ఉత్తీర్ణులై విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కానిస్టేబుల్ ఆఫీసర్గా ఉద్యోగం రాక ముందు అనేక రంగాలలో పని చేసి ప్రస్తుతం కానిస్టేబుల్గా పోలీసు శాఖ నుండి సమాజంలో సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు. ఏప్రిల్ 1, 2024న 572 మంది ఎస్.సి.టి.పి.సి.లు రిపోర్టు చేయగా శిక్షణ కాలంలోనే కొంత మంది అగ్నిమాపక, డి.ఎస్.సి., గ్రూప్-4, జూనియర్ లెక్చరర్గా ఉద్యోగాలు సాధించగా వివిధ కారణాలతో 10 మంది శిక్షణ నుండి వెళ్ళిపోవడం





జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే

## కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 3 (ప్రభాత సమాచారం)**






బాలికా విద్యకు కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు డి.సి.పి. భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్యతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం సంతోషంగా ఉ ందని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని, ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా బాలికా విద్య కోసం సావిత్రి బాయి విశేష కృషి చేశారని, కుల, మత, వర్గ విబేధాలు, మూఢ నమ్మ కాలు అమలు అవుతున్న రోజులలో బాలికల విద్య కోసం, బాల్య వివాహాల నిర్మూలన కోసం విశేష కృషి చేశారని, బాలికల విద్య ఆవశ్యకతను గుర్తించి తాను ముందుగా చదువుకొని ఉపాధ్యాయురాలిగా మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించి బాలికా విద్యను ప్రోత్సహించారని తెలిపారు. బాల్య వివాహాలు, సతీ సహగమనం నిరోధించేందుకు పోరాడిన రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం బాటలో బాలికల హక్కుల కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా తీసుకొని బాలికా విద్యను ప్రోత్స హించాలని, మహిళా ఉపాధ్యాయులతో సమాజంలో అక్షరాస్యతా శాతం పెంపొందుతుందని, ఆ దిశగా కృషి చేయాలన్నారు. మహిళా ఉపాధ్యాయురాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బేకరీ దగ్ధం





**బాసర, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో బేకరీలోని సామగ్రి, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ సీమపంలోని కిరాణా దుకాణంలోని కిరణ సామగ్రి ఫ్రిడ్జ్ అగ్నికి ఆహుతి అయ్యాయి. దుకాణం యజమానులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ బస్టాండ్ సీమపంలోని శారదా ప్రియ బేకరీలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో బేకరీలోని తిను బండరాలు కిరాణా సామగ్రితో పాటు ఐదు ఫ్రిడ్జ్‌లు దగ్ధమయ్యాయి. కిరణ షాప్‌లోని సామగ్రి కాలిబుడిదైంది. ప్లాస్టిక్‌కు సంబంధించిన సామాను కావడంతో రూపాయల విలువ గల కిరాణా బేకరీ సామాను, ఫ్రిడ్జ దగ్ధమైనట్లు షాపు యజమాని నవీన్ తెలిపారు. షబీర్‌కు చెందిన చెందిన కిరాణా షాపులోని సామాను విద్యుత్ షార్ట్ సర్క్యూంతో లక్ష రూపాయల కిరాణా సామగ్రి దగ్ధమైనట్లు దుకాణం యజమాని షబ్బీర్ తెలిపాడు. శారదా ప్రియ బేకరీని ఎస్సై గణేష్ పరిశీలించరు. సీసీ కెమెరా పుటేజీని పరిశీలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని బేకరి యజమాని నవీన్ కోరారు.

# ప్రమాద బీమా చెక్కు అందజేత

**బేల, జనవరి 3 (ప్రభాత సమాచారం)**




బేల మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చవాన్ లవకుశ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన కింద బీమా చేసుకున్నాడు. ఇటీవల అనారోగ్యంతో ఆయన మృతి చెందాడు. ఈ మేరకు బీమా ప్రీమియం కింద మంజూరైన రూ. 2 లక్ష పరిహారం చెక్కును బ్యాంక్ మేనేజర్ బొంత అశోక్ బాధిత కుటుంబానికి శుక్రవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో క్యాష్ ఆఫీసర్ రామారావు, సంజయ్, సాగర్, ప్రమోద్ పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో పకడ్బందీగా ఆపరేషన్ స్మైల్

**నిర్మల్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఆపరేషన్ స్మైల్ ఇంచార్జ్ సబ్ ఇన్స్ పెక్టర్ సాధిక్ హుస్సేన్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమీపంలోని ఐకె రెడ్డి చౌరస్తాలో మెకానిక్ దుకాణంలో సోదాలు నిర్వహించగా, ఇద్దరు మైనర్లు చట్ట విరుద్ధంగా పనిచేస్తున్నట్లు గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని తెలిపారు. మైనర్లను పనిలో ఉంచుకున్న యజమాని అజీజ్ పై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. చట్ట విరుద్ధంగా మైనర్లు పనిలో ఉంచుకుంటే యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారులు ఎస్ నరేందర్, సగ్గం రాజు, హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ జమీర్, కానిస్టేబుల్‌లు ముత్యం, నరేష్, వజ్రమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఆదిలాబాద్‌లో నూతన ఇంటర్ సెప్టర్ ప్రారంభం


**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

ఆపద సమయాలలో ఆపద్బాంధవుడు ఇంటర్ సెప్టర్ అని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. జిల్లాలో అత్యవసర సమయాలలో స్పందించేందుకు, అసాంఘిక కార్యకలాపాలన నివారించేందుకు, ప్రమాదాల నివారణ, నేరనివారణ, నేరాలను తగ్గించేందుకు ఎస్పీ జిల్లాలో నూతన ఇంటర్ సెప్టర్ వాహనాన్ని ప్రారంభించారు. శుక్రవారం స్థానిక పోలీసు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఈ నూతన ఇంటర్ సెప్టర్ వాహనాన్ని జెండా ఊపి జిల్లా ఎస్పీ సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. జిల్లాలో జరిగే నేరాలను అడ్డుకట్ట వేయడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఆరుగురు సిబ్బందితో ప్రత్యేక ఇంటర్ సెప్టర్ వాహనాన్ని ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ వాహనంలో ఉన్న సిబ్బంది ద్వారా ప్రమాదాలు నివారించేందుకు ఎక్కువగా ప్రమాదాలు సంభవించే హాట్ స్పాట్ ల వద్ద తగు నియంత్రణ చర్యలను చేపడుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ప్రాణ నష్టం జరగకుండా ప్రమాదాలను అరికట్టే ప్రమాదం సంభవించే ముఖ్యమైన బ్లాక్ స్పాట్ వద్ద సిబ్బందిని కేటాయించి తగు జాగ్రత్త చర్యలను చేపడుతుందని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే ముఖ్యమైన ప్రదేశాలు, జాతరలు, సమావేశాలు, సభలు, ప్రజలు గుమిగూడి ఉండే కార్యక్రమాల వద్ద సిబ్బంది ఎలాంటి ప్రజల ఆస్తికి నష్టం కలగకుండా దొంగతనాలను నివారించేందుకు పక్కా ప్రణాళికతో కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తుందని తెలిపారు. అత్యవసర సమయాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సందర్భాలలో అల్లరి మూకలపై అత్యవసరంగా స్పందించి నివారణ చర్యలను చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పటన సీఐలు సునీల్, కరుణాకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వెంకటి, మురళి, ఎన్ చంద్రశేఖర్, ఇంటర్ సెప్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన సదస్సు

**ఆసిఫాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ డి వి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు అడిష్నల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో ఆసిఫాబాద్ జిల్లాలో షీటీమ్ ద్వార కాగజ్‌నగర్ సబ్ డివిజన్ జడ్పీఎస్ఎస్ స్కూల్ పెట్రోల్ బంక్ లోని విద్యార్థి నందు విద్యార్థులకు మరియు సిబ్బందికి మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్చార్జి బి రమాదేవి మాట్లాడుతూ.... మహిళలు, పిల్లల రక్షణ మరియు భద్రత, షీ టీమ్స్, భరోసా సెంటర్ పనిచేస్తున్నాయని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత దగ్గరై సేవలు అందిస్తున్నామని ఏదైనా సమస్య ఉంటే డయల్ 100 కాల్ చేయాలని, స్థానిక పోలీస్ అధికారులకు తెలియజేయాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లైంగికంగా వేధించటం, వెంటపడటము ఇటువంటి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాజిక దురాచారాల నిర్మూలన,కుటుంబ అనుబంధాలు, సైబర్ నేరాలపై, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 1930 పై, మహిళలు, బాలికలను ఎవరైనా వేధిస్తే ఆసిఫాబాద్ షి టీమ్ నంబర్ 8712670565కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది శ్రీనివాసు, సునీత ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది



## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

ప్రజల సంక్షేమం విషయంలో ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, మల్యాల గ్రామ కమిటీ ప్రతినిధులతో గ్రామం తరలింపు అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జన్నారం మండలం కవ్వాల్ పులుల అభయారణ్యం అభివృద్ధి, వన్యప్రాణుల సంరక్షణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల రక్షణ కొరకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కవ్వాల్ అభయారణ్యం పరిదిలోకి వచ్చే మల్యాల గ్రామంలో నివసించే 103 కుటుంబాల సంక్షేమం దృష్ట్యా గ్రామస్తులను వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రతిపాదించడం జరిగిందని, గ్రామస్తుల ఇష్టం మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు పునరావాసం, నష్టపరిహారం, సౌకర్యాల కల్పన ఇతరత్రా అంశాలపై అందించిన అభిప్రాయం మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కమిటీ ప్రతినిధులు గ్రామస్తులతో మాట్లాడిన తరువాత వారి పూర్తి అభీష్టం మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యాదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవం




**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అతిక్ బేగం పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళల అభ్యున్నతి గురించి ఆధునిక సమాజంలో మహిళ ఉపాధ్యాయుల పాత్ర గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, ఎన్ఎస్ఎస్ పిఓలు యాకూబలి, పృథ్వీరాజ్, అధ్యాపకులు రేఖ అనిత, పూనం, సౌజన్య, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేయాలి



## జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు- పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**ఆసిఫాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

నూతన సంవత్సర వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి పోలీసులు, వివిధ రంగాలకు చెందిన అధికారులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు జిల్లా పోలీస్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ముందుగా డి.ఎస్.పి, అదనపు ఎస్పీ లతో కల్సి కేక్ కట్ చేసారు. అనంతరం జోన్లవారిగా పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ప్రభుత్వ ఉద్యోగ సంఘం నాయకులు, పోలీస్ అధికారుల సంఘం నాయకులు, వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడతూ ముందుగా అధికారులకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేస్తూ, తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలని, మరింత ఉత్సహంగా విధుల్లో రాణిస్తూ శాంతి భద్రతలను నియంత్రించడంలో అనుక్షణం మరింత శ్రమించాల్సి వుంటుందని. అలాగే ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగించే రీతిలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ వేడుకల్లో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఏ ఎస్ పి చిత్తరంజన్ ఐపీఎస్, కాగజ్నగర్ డి.ఎస్.పి రామానుజన్, ఆర్.ఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలతో పాటు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు మీడియా పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులను అభినందించిన కలెక్టర్



సీఎం కప్-2024లో భాగంగా రాష్ట్ర స్థాయిలో వివిధ రకాల క్రీడలలో పాల్గొని 43 మెడల్స్ సాధించి విజేతలుగా నిలిచిన క్రీడాకారులను శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అభినందించారు. రానున్న రోజుల్లో జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, క్రీడలతో పాటు చదువుపై దృషి సారించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.



# ఆదిలాబాద్ జడ్జిని కలిసిన ఎస్పీ, ఏఎస్పీ



**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ఉట్నూరు ఎ ఎస్పీ కాజల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం మరింత ఉత్సాహంతో జిల్లా ప్రజలకు సేవలందించాలని న్యాయమూర్తి తెలిపారు. ఈ సంవత్సరం ఆనందదాయకంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం జిల్లా ప్రజలకు అందిస్తూ సేవలందించాలని కోరుకున్నారు. నూతన సంవత్సరం వీరికి మరింత ఆయురారోగ్యాలు ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని పలు పెండింగ్ కేసులపై అధికారులు ఇరువురు చర్చించారు. వీరితో పాటు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ సబ్ డివిజన్ సిబ్బంది, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి హసీబిల్లా ప్రధాన న్యాయమూర్తికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# డిమాండ్లు పరిష్కరించాలని వైద్య విద్యార్థుల ఆందోళన






**ఆసిఫాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
వీ వాంట్ ప్రొఫెసర్స్... వీ వాంట్ ప్రొఫెసర్స్ అంటూ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వైద్య విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. కాలేజీలో ప్రొఫెసర్లు లేక ఆన్లైన్ క్లాసులు వింటున్నామని మెడికల్ కాలేజీ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్ర వారం మళ్లీ రెండోరోజు కళాశాల ఎదుట బైఠాయించి ప్రొఫెసర్లను నియమించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. జిల్లా కేంద్రం సమీపంలోని అంకుశాపూర్ వద్ద ఏర్పాటుచేసిన మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్స్‌ను నియమించాలని కోరుతూ రెండు రోజులగా వైద్య విద్యార్థులు నిరసన బాట పట్టారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు డీఎంఈ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులు దిగివచ్చారు. కళాశాలలో సరపడ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేక పోవడంతో పాటు హస్టళ్లలోను నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వైద్య విద్యార్థులు కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం కళాశాల ఎదుట విద్యార్థులు నిరసన తెలుపుతున్న విషయం తెలుసుకున్న ఎఎస్పీ చిత్త రంజన్ అక్కడి చేరుకున్నారు. తమ సమస్యల పరిష్కరం కోసం కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఎంతో కష్టపడి ఎంబిబిఎస్ చదివేందుకు సీటు సాధించిన తమకు విద్యాబోధన చేసేందుకు అధ్యాపకులు లేకపోవడంతో భవిష్యత్తులో తమకు తీరని అన్యాయం జరుగుతుందని, వెంటనే ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో ప్రొఫెసర్ లను నియమించాలని డిమాండ్ చేశారు. కళాశాలకు చేరుకున్న డీఎంఈ డాక్టర్ వాణి మొదట కళాశాల ప్రిన్సిపల్, ఆసుపత్రి సూపరిటెండెంట్ పాటు సిబ్బందితో భేటి అయ్యారు. వైద్య విద్యార్థులు ఆందోళన చేస్తున్న విషయం పై ప్రిన్సిపల్‌పై డీఎంఈ అగ్రహాం వ్యక్తం చేశారు. ఆనంతరం విద్యార్థులకు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు అయ్యేందుకు పిలువగా మొదట విద్యార్థులు బయటనే చర్చలు జరుపలని డిమాండ్ చేశారు. దీంతో విద్యార్థుల వద్దకు వచ్చిన డీఎంఈ ఒక్కొక్కరిగా సమస్యలను అడిగి తెలుసుకోవడం సాధ్యం కాదని హాల్‌లో మాట్లాడుకుందని నచ్చజెప్పారు. దీంతో హాల్లో దాదాపుగా రెండు గంటల పాటు వైద్య విద్యార్థుల సమస్యలను అందరి ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ద్వారా తెలుసుకున్న సమస్యలను ప్రభుత్వానికి నివేధిక అందజేస్తామని విలైనంత త్వరగా ఫ్యాకెల్టీని ఏర్పాటు చేయడంతో వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

## కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి కలెక్టర్ సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని, ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. 18వ శతాబ్దంలో ఎలాంటి సౌకర్యాలు లేని రోజులలో ఎన్నో ఆటంకాలు, అవాంతరాలు ఎదుర్కొని మహారాష్ట్ర ప్రాంతాలలో పాఠశాలను ఏర్పాటు చేయడం ద్వారా బాలికలకు విద్యను అందించేందుకు విశేష కృషి చేశారని, మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పని చేసిన సావిత్రిబాయి పూలే అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అంతకుముందు 11న నిర్వహించనున్న హైమన్ డార్ఫ్ దంపతుల వర్ధంతి పోస్టర్లను ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలన్నారు.

# ఆర్జీయూకేటీలో సావిత్రీబాయి పూలే జయంతి

**బాసర, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఆర్జీయూకేటీలో సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్‌డి ప్రొఫెసర్ మురళీధర్షన్ తో కలిసి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీమాట్లాడారు. మహిళా విద్య, సామాజిక సంస్కరణలకు సావిత్రీబాయి పూలే చేసిన విశేష కృషిని కొనియాడారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఆమె వారసత్వ ప్రాముఖ్యతను తెలియజేశారు. సావిత్రీబాయి పూలే స్ఫూర్తి నేటికి కొనసాగడం వల్ల మన దేశంలో బాలికల విద్య గణనీయంగా పెరిగిందన్నారు. చదువుల్లో ఉద్యోగాల్లో మహిళాలు గొప్పగా రాణిస్తున్నారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ మురళీధర్షన్ మాట్లాడుతూ సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడడంలో సావిత్రిబాయి పూలే ధైర్యం, సంకల్పాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏవో ఇన్చార్జ్ డాక్టర్ నాగరాజు అసోసియేటెడ్ డీన్స్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ మహేష్, డాక్టర్ విఠల్, నిర్వాహకులు రాములు పాల్గొన్నారు.



# విద్యార్థి రచించిన పుస్తకవిష్కరణ..



**బాసర, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
ఆర్జీయూకేటీ బాసర పియుసి 2 చదువుతున్న బానోతు మోహన్ రచించిన ద పీరియడ్ ఆఫ్ 2024 పుస్తకాన్ని వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ పుస్తక సహా రచయితలుగా కే హేమన్, అజ్మీర చరణ్, ఎన్ శశివర్ధన్ పుస్తక రచనలో సహాయ సహకారాలు అందించారు. వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ విద్యార్థులను అభినందించారు. గొప్ప సంకల్పంతో పుస్తక రచన చేయడం అరుదైన విషయమని ఆయన అన్నారు. ఈ పుస్తకంలో ప్రధానంగా 2024 లో జరిగిన ప్రధానమైన ఘట్టాలు, విశేషాంశాలు, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రీయ, ప్రాంతీయ, క్రీడా బిజినెస్ రంగాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎంటర్టైన్మెంట్ అంశాలతో రచించడం గొప్ప ఆలోచన విధానమని ఆయన కొనియాడారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ప్రతిభా నైపుణ్యాలు అత్యంత అద్భుతమైనవని పేర్కొన్నారు .విద్యార్థుల ఆలోచనలకు అధ్యాపక ఉద్యోగ వర్గం సహకారం అందిస్తే సృజనాత్మకతకు లోటుండదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్, ఇంచార్జి నాగరాజు, అసోసియేటెడ్ డీన్స్, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

# బెజ్జూర్‌లో సావిత్రిబాయి పూలే జయంతి



**బెజ్జూర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండలంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో మాలికులస్తులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. సావిత్రిబాయి పూలే జయంతి మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించడం ఆమె పేద విద్యార్థినిల విద్యాభివృద్ధికి చేసిన సేవలు నిదర్శనం అన్నారు. ఆమె సేవలను గుర్తించి గుర్తించి ప్రభుత్వం జయంతిని మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం అభినందనీయమన్నారు. సావిత్రిబాయి పూలే బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు ఆమె సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క ఆడపిల్ల విద్యను చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘం మండల అధ్యక్షులు ఆదె అశోక్, జిల్లా నాయకులు కొట్రంగి రామకృష్ణ , సురేష్, రమేష్,శంకర్ బాబురావు, భీమ్రావు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో 111 కోట్ల 24 లక్షల రూపాయలు జమ

## అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్


**మంచిర్యాల, జనవరి 3 (ప్రభాత సమాచారం)**



ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 111 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొను గోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 81 వేల 489 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 28 వేల 115 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 9 వేల 573 మంది రైతుల ఖా తాలలో 111 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 26 రైస్ మిల్లులకు సి.ఎం. ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 185 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని తెలిపారు.

# వృద్ధుడి బలవన్మరణం..

**కుభీర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రానికి చెందిన బత్తిని గంగారం (72) అనే వృద్ధుడు శక్రవారం ఇంట్లో ఎవరు లేనిది చూసి ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలపిన వివరాల ప్రకారం గంగారం కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో అస్పత్రిలో చికిత్స చేసుకున్న ఆరోగ్యం కుదుట పడకపోవడంతో మానసికంగా కుంగిపోయి మద్యం సేవించేవాడని, శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరు లేనిది చూసి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కొడుకు బత్తిని దిగంబర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.



# ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ఆసిఫాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా సందర్శించి వంటశాల, గదులు, నిత్యవసరాల నాణ్యత, పరిసరాలతో పాటు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలతో పాటు సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పరిష్కారం పరీక్షించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ప్రత్యేక కార్యచరణ రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు గడువులోగా సిలబస్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, నూతన మెనూ ప్రకారం



విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని అధికారులను ఆదేశించారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే జయంతి



**గుడిహత్నూర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
భారత దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని మండల కేంద్రం లోని మహాత్మా గాంధీ ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయినులను హెచ్ఎం ముండే జనార్ధన్ సన్మానించారు. హెచ్ఎం మాట్లాడుతూ సావిత్రిబాయి సేవలను కొనియాడారు. పాఠశాలలో ఉత్తమ బోధించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయినులను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.

### కల్లూరులో..

**ముథోల్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రాథమిక పాఠశాల కల్లూరులో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రావ్, ఉపాధ్యాయులు నవీన్ రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ చేయాలి

**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
ఎస్సీ వర్గీకరణ చేయాలని తెలంగాణ చర్మకారుల సంక్షేమ సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తార్ కు వినతి పత్రం సమర్పించారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కీ గంగన్న, ప్రధాన కార్యదర్శి దర్శనాల నాగేష్, సంఘం సభ్యులు తదితరులున్నారు.



# ప్రజారక్షణలో జిల్లా పోలీసుల పాత్ర కీలకం

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం నిర్విరామంగా విధులను నిర్వర్తిస్తూ సేవలందించాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సూచించారు. శుక్రవారం సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి ప్రతి ఒకరు మరింత నూతన ఉత్సాహంతో ఈ సంవత్సరం విధులను నిర్వర్తించాలని సూచించారు. ప్రజా రక్షణలో జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం పాటుపడుతూ పరిరక్షిస్తూ ఉంటుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ప్రజలకు మరింత చేరువై సేవలందిస్తూ జిల్లా పోలీసుల కీర్తి ప్రతిష్టలను ఉన్నత స్థాయికి చేర్చాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పీకి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, హాసీబుల్లా, పోలీసు కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద, సిఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, ఎన్ఐబి, డిసిఆర్బి, ఐటి కోర్, పోలీసు ముఖ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హైమన్ డార్ఫ్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో ఈనెల 11వ తేదీన జరగనున్న ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతుల 38వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్లో కమిటీ ప్రతినిధులతో కలిసి వర్ధంతి సంబంధిత ఆహ్వాన పత్రికలు, గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతుల వర్ధంతి వేడుకలను అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. అడవి బిడ్డల జీవనస్థితిగతులను అధ్యయనం



చేయడానికి తమ జీవితాన్ని ధారపోసి ఆదివాసీల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయులు ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతులు అని అన్నారు. ఈనెల 11వ తేదీన జరగనున్న వర్ధంతి కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె. విశ్వప్రసాద్ రావు, ఆసిఫాబాద్ మాజీ శాసనసభ్యులు ఆత్రం సక్కు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం
# భోజనం అందించాలి

**చింతలమానేపల్లి, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
మండలకేంద్రంలోని పాఠశాలను ఎంపీడీఓ కోట ప్రసాద్. ఎంఈఓ జయ రాజ్‌లు కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా వారు పాఠశాల తరగతి గదులు, వంటగది, కూరగాయల స్టోర్ రూంలను పరిశీలించారు.పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు భోజనం మెనూ ప్రకారం అందించాలని అన్నారు. కూరగాయలు వారానికి ఒకసారి సరఫరా చేయడంతో కొన్ని కూరగాయలు చెడి పోతున్నాయని కాంట్రాక్టర్



వారానికి రెండు సార్లు కూరగాయలు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతామని అన్నారు.




## మూడవ రోజూ కొనసాగుతున్న
# హమాలీ కార్మికుల సమ్మె

**కాగజ్‌నగర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
హమాలీ కార్మికుల సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజు కొనసాగుతుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు,శుక్రవారం కాగజ్‌నగర్‌లోని సివిల్ సప్లై గోదాం లో ఎఐఐటియుసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె మూడవ రోజుకు చేరింది. ఈ సంద ర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ పెరిగిన రేట్ల జిఒ వెంటనే విడుదల చేయాలని, ఏరియర్స్, ఇఎ స్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, 10 లక్షల బీమా, హమాలీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు,తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయిస్ హమాలీ యూనియన్ భూమి, నిరుపేదలకు మూడు ఎకరాల భూమి, నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాలనుకుంటున్న నగదు బదిలి వెంటనే రద్దుయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో జిల్లా ఉపాధ్యక్షులు కుమార్,జిల్లా కమిటీ సభ్యులు సత్య నారాయణ, కిషన్,నారాయణ,దయాకర్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన

**కెరామెరి, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కెరామెరి మార్కెట్ లో శుక్రవారం ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్పి ఆదేశాల మేరకు, కెరామెరిలో ఆటో యూనియన్ డ్రైవర్లతో అవగాహనా సదస్సు నిర్వహించారు. వాహనాలను నడిపే ఆటో డ్రైవర్లు మద్యం సేవించరాదని, సెల్ ఫోన్ తో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ప్రతి వాహనాలకు రికార్డులు సక్రమంగా ఉండాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయానికులను ఎక్కించరాదని, మోటార్ వెహికల్ ఆక్ట్ రూల్స్ ప్రకారం విధులు సక్రమంగా పాటించాలన్నారు.



# భాగవతం విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

ప్రజలు అందరూ భాగవతం విశిష్టతను తెలుసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. వైశ్య రక్షక్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ రామచంద్ర గోపాల కృష్ణమఠంలో నిర్వహిస్తున్న శ్రీదేవి భాగవతం శుక్రవారం భక్తి శ్రద్ధలతో ప్రారంభమైంది. కాగా మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రవచకులు శ్రీ ఘనతుల మేఘరాజ్ శర్మ భాగవత విశిష్టతను భక్తులకు వివరించనున్నారు. ఇందులో భాగంగా పట్టణ ప్రధాన వీధుల గుండా భక్తులు శోభాయాత్ర చేపట్టారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం శోభాయాత్రను అట్టహాసంగా ప్రారంభించారు. ఇందులో ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ మంత్రి జోగురామన్నలతో పాటు సామాజిక వేత్త ముదుపు మౌనిష్ రెడ్డి, పలువురు నేతలు, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొనగా భక్తులు పెద్ద ఎత్తున సాంప్రదాయ దుస్తుల్లో హాజరై శోభాయాత్రలో పాల్గొన్నారు. భగవత్ నామ కీర్తనలతో కాషాయ ధ్వజాలను చేతపట్టుకుని శోభాయాత్ర చేపట్టడంతో పట్టణంలో ఆధ్యాత్మికతతో కూడిన సందడి నెలకొంది. అనంతరం శ్రీ రామచంద్ర గోపాల కృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, సభ్యులు హరీష్, శివకుమార్, కృష్ణ ఉప్లాచివర్, ప్రవీణ్ మహజన్, ప్రియాంక, సౌరాబ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## నూతన సహకార సొసైటీ ఏర్పాటుకు వినతి

**సారంగాపూర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బీరవెల్లి, ప్యారమూరు, వంజర్, తాండ్ర, కంకెట, వైకుంఠపూర్ రైతులకు సౌకర్యార్థం బీరవెల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన (సొసైటి)ఏర్పాటు చేయాలని శుక్రవారం డి.సి.ఓ. పాపయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొట్ల(బి) సొసైటి ఛైర్మెన్ ఐర నారాయణ రెడ్డి,ఆలూరు సొసైటి ఛైర్మెన్ ఎలిపెద్ది మాణిక్ రెడ్డి,మాజీ అడెల్లి టెంపుల్ ఛైర్మన్ చించోలి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు భూమారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**ఆసిఫాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**



జైనూర్ మండలంలోని జన్గావ్ గ్రామ శివారులో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మల్లూరి శ్రీనివాస్ 36, అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని పన్దంపూర్ దైవదర్శనానికి కారులో వెళ్లి వస్తున్న క్రమంలో శుక్రవారం వేకువజామున జన్గావ్ గ్రామ సమీపంలో కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొనడంతో మల్లూరి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన మరో ముగ్గురికి స్థానికులు గమనించి ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడి ముగ్గురి వివరాలు తెలియాల్సి ఉంది. నిర్లమత్తు కారు డ్రైవర్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం : ఎంపీ నగేష్

**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ నగేష్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి సమర్పించారు. భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## మహిళలకు మార్గదర్శి సావిత్రి బాయి పూలే



**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

సావిత్రి బాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ షమీమ్ అక్తర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను తట్టుకొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించ గలుగుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్ గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు మహిళ ఉపాధ్యాయులు కె. రాధాబాయి, సాయి చందనలను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాములు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే బాలికా విద్యను ప్రోత్సహించారని అన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



**జన్నారం, జనవరి 3 (ప్రభాత సమాచారం)**


మండలంలోని దేవునిగూడెం గ్రామ పంచాయతీ, గద్దం గూడెంలో పోడు చేసుకుని సాగు చేసుకుంటున్నా రైతులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల నాయకులు లింగన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుచ్చయ్య, లక్ష్మణ్ రాజన్న డిమాండ్ చేశారు. శుక్రవారం గద్దం గూడెంలో సీపీఐ(ఎం) శాఖ సమావేశం మూతి రాజ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలందరూ పోడు భూములపై ఆధారపడి జీవిస్తున్నారు. వారికి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాలు నుండి పోడు భూములు సాగు చేసుకుని కాస్తూ చేస్తూ బతుకుతున్నారు. ఈ భూములకు ఇప్పటివరకు హక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు. అధికారులు ఈ భూములను వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా గృహలక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు పేద గిరిజనులు అందరికీ మంజూరు చేయాలని అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పార్టీకి కోసం కష్టకాలంలో పని చేసిన వారికి భవిష్యత్తు

### నిర్మల్ జిల్లా నేతలతో కేటీఆర్..

**నిర్మల్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో భవిష్యత్తు బీఆర్ఎస్‌దేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా నేతలు జిల్లా పరిషత్ సభ్యులు సుభాష్ రావు జీవన్ రెడ్డి తదితరులు హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న పార్టీ పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం కష్ట కాలంలో పనిచేసిన వారికి భవిష్యతు ఉంటుందని పేర్కొన్నట్లు తెలిపారు.



## నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో.. సావిత్రిబాయి పూలే జయంతి



**నిర్మల్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, నాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్పూర్తిదాయకమని అన్నారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్పూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, పరిశ్రమల మేనేజర్ నరసింహా రెడ్డి, ఏవో సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ ఫెస్టివల్ విజేతలు రిపోర్టు చేయాలి

### జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి

**మంచిర్యాల, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో నిర్వహించిన యూత్ ఫెస్టివల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచిన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 3 గంటల్లోగా జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా యువజన క్రీడాశాఖ కార్యాలయంలో రిపోర్టు చేయాలని జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి కీర్తి రాజీవీరు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6, 7 తేదీలలో సికింద్రాబాద్ లోని బోర్డ్స్ క్లబ్స్, ట్యాంక్ బండ్, యువజన సర్వీసులు ప్రధాన కార్యాలయం ఆడిటోరియంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలకు హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు 2 పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు, వయస్సు ధృవీకరణ పత్రం, బోనఫైడ్, ఎస్.ఎస్.సి. మెమో జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలన్నారు.

## అనుమాస్పదంగా యువకుడి మృతి

**తాండూర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుగ్గ దేవస్థానం సమీపంలో శుక్రవారం వి.శ్రీకాంత్ (30) అనే యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.... శ్రీరాంపూర్ కు చెందిన శ్రీకాంత్ మిషన్ భగీరథ వర్క్ చేస్తు మంచిర్యాలలో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం తన స్నేహితులతో కలిసి తెల్ల కల్లు తాగడానికి కన్నాల వచ్చాడు. బుగ్గ దేవస్థానం దగ్గరలో ఫారెస్ట్ ట్రెంచ్‌లో పడి అనుమానస్పదంగా మృతి చెం దినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి పోషం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ బలవన్మరణం

**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 3 (ప్రభాత సమాచారం)**
పురుగుమందు తాగి మహిళ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది.దీనికి సంబంధించి బోథ్ ఎస్ఐ ప్రవీణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గుట్ట పక్క తండా గ్రామానికి చెందిన చావాన్ సెవంతా భాయి (51 సంవత్సరాలు) భర్త, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. వీరి కుమారులకు, కూతురుకు వివాహాలు అయ్యాయి. ఇంట్లో చవాన్ సెవంతా బాయ్ కి చిన్న కోడలికి చిన్నపాటి గొడవ జరగడంతో దీనికి తీవ్ర మనస్తాపం చెందింది. శుక్రవారం చవాన్ సెవంతా బాయి ఉదయం ఏడు గంటల ప్రాంతంలో బహిర్భూమికి అని వెళ్ళింది. చాలాసేపు ఇంటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా కౌలుకు తీసుకున్న వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో లో పడి ఉండడాన్ని చూసి కుటుంబ సభ్యులు హుటాహుటిన ప్రైవేటు వాహ నంలో బోథ్ ఆసుపత్రికి తీసుకురాగా అక్కడి డాక్ట ర్లు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాలేజీ తనిఖీ చేసిన డీఐఈఓ

**తలమడుగు, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా డీఐఈఓ రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు తనిఖీ చేశారు వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థు పట్టుదల తో క్రమశిక్షణ తో చదువుకొని జీవితం లో ఉన్నత స్థానా లకు ఎదగాలని చేశారు.అలాగే రాబోయే వార్షిక పరీక్ష లు మరియు ఎంసెట్ నీట్ లో మెరుగుపడడానికి 90 రోజుల ప్రణాళికను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే జయంతిని జరిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**ముథోల్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముథోల్ లో మహాత్మాజ్యోతిబాపులే చౌక్‌లో, ప్రభుత్వ బాలికల, రభింద్రా, శ్రీ సరస్వతీ శిశుమందిర్, అక్షర పాఠశాలలో మహాత్మా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... భారత సమాజంలో చారిత్రాత్మక మార్పునకు సావిత్రిబాయి పూలే పునాది వేశారన్నారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణిచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని కొనియాడారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బహుజన చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని నిర్ణయించామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో వెల్లడించడం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ దర్మపురి సుదర్శన్, తాజా మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, మాజీ ఎంపిటిసి దేవోజి భూమేష్,బీజేపీ నాయకులు తాటివార్ రమేష్,లవణ్,సాయన్న, ఉపాధ్యాయులు పి.కవిత, అసంవార్



సాయినాథ్, సారథి రాజు, సుభాష్,కొక్కుల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సాయి పారాయణం

**నిర్మల్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని శాస్త్రినగర్ అభయాంజనేయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న సాయి పారాయణం రెండోరోజు కొనసాగింది. శుక్రవారం షిర్డీకి చెందిన వికాస్ రాజ్ ఆధ్వర్యంలో సాయి పాదుకలకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీసాయి సచ్చరిత్రలోని నాలుగు అధ్యాయాలను సామూహికంగా పారాయణం చేశారు. షిర్డీ చరిత్రను భక్తులకు వివరించారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సాయి దీక్ష సేవాసమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్రెడ్డి, సాయి సచ్చరిత్ర రచయిత హేమాడ్ పంత్, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



### హైమన్‌డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ వర్ధంతి

## పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



**జైనూర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ గార్ల 38వ వర్ధంతి సభ కరపత్రాలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావ్, మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్ ,రాయి సెంటర్ సార్ మేడి జుగ్నాక దేవ్ రావ్, లతో కలిసి విడుదల చేసారు. ఈ సందర్భంగా మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లా లోని జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామంలో జనవరి 11-01-2025 శనివారము ఈ కార్యక్రమం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో మార్లవాయి గ్రామాన్ని సందర్శించి డార్ఫ్ వర్ధంతి సభను ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా సౌకర్యల ఏర్పాట్లు కొరకు అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కాగజ్‌నగర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతగూడ లో సోషల్ సైంటిస్ట్, చదువుల తల్లి భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది . క్రాంతికారి, స్త్రీల బానిస విముక్తి కోసం జీవితాన్ని అంకితం చేసిన సావిత్రి బాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బడుగు శ్రీనివాస్ తెలిపారు..ఆమె కృషి,త్యాగం వల్లనే నేడు భారత దేశంలో స్త్రీలు చదువుకొని ఉద్యోగాలు చేస్తూ సమాజంలో సగౌరవంగా బతుకుతున్నారని, నిస్వార్థమైన సేవకు మారుపేరుగా సావిత్రి బాయి పూలే నిలిచారని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు రజిత శారద, ఉపాధ్యాయులు గులాబ్ రావు, సంపత్, నరేందర్ రావు, మోహన్, పండరినాథ్ పాల్గొన్నారు.

## కార్మికుల ఇచ్చిన హామీని అమలు చేయాలి



**ఖానాపూర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
సివిల్ సప్లయ్ హమాలీల కూలి రేట్లు పెంచుతూ ప్రభుత్వం అధికారికంగా తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్ ఎదుట సివిల్ సప్లయ్ హమాలీలు చేపట్టిన నిరవధిక రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని శుక్రవారం సందర్శించి మాట్లాడారు. మూడు నెలల పెండింగ్ కూలి డబ్బులు విడుదల చేయాలని, హమాలీల. న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా రమేశ్నాయక్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసాచారి, నాయకులు ఎల్ఆర్ ఉపాలి, కడుకుంట్ల రవి, పిట్టల భీమేశ్, చిన్నయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

## ‘పది’ విద్యార్థులపై ప్రత్యేక దృషిసారించాలి

### కలెక్టర్ వెంకటేశ్ దోత్రే...

**ఆసిఫాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**
మెరుగైన ఫలితాలు సాధించేందుకు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, పరీక్షల ని ర్వహణ అధికారి ఉదయా బాబుతో కలిసి జిల్లాలోని ఎంఈవోలు, హెచ్ఎంలతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. విద్యాశాఖ రూపొందించిన కార్యాచరణ ప్రకా రం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. గణితం, సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించేందుకు సా ధన చేయించాలన్నారు. సమావేశంలో డీటీడీవో రమాదేవి, ఎస్వోలు శ్రీనివాస్, అబిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# భైంసాలో ఎట్లా ఉంటవో చూస్తా..!

- తప్ప తాగి గెజిటెడ్ హెచ్ఎంపై చిందులు వేసిన ఉపాధ్యాయ సంఘ నేత
- ఆ రాత్రి భయం భయంతో బిక్కు బిక్కుమంటూ గడిపిన హెచ్ఎం
- సర్వీస్ సర్టిఫికెట్ జారీకి అర్ధరాత్రి బెదిరింపులు
- నిర్మల్ జిల్లా భైంసాలో ఘటన

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

పవిత్ర ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ ఆ వృత్తికే కళంకం తెచ్చే విధంగా ప్రవర్తించాడు ఒక ప్రబుద్ధ ఉపాధ్యాయుడు. సభ్య సమాజం ముందు తలదించుకునేలా రాత్రి 11 గంటల సమయంలో, తప్ప తాగిన మైకంలో ఆ ఉపాధ్యాయుడు వీధి రౌడీల ప్రవర్తిస్తూ ఒక గెజిటెడ్ హెడ్మాస్టర్ పై విరుచుకుపడి కొట్టినంత పని చేశాడు. ఉపాధ్యాయుడే కాదండోయ్ బాబు... ఈయన గారూ... ప్రముఖ ఉపాధ్యాయ సంఘానికి ప్రధాన బాధ్యతల్లో కూడా కొనసాగుతున్నాడు. హెచ్ఎంతో ఏదైనా అవసరం ఉంటే కార్యాలయ పని వేళల్లో వెళ్లి ఆ పనిని చేయించుకోవాల్సిన పద్ధతిని మరచి తాగిన మైకంలో ఒక రౌడీలా రెండు రోజుల క్రితం రాత్రి 11 గంటలకు హొటల్లో టీ తాగుతున్న హెచ్ఎం పై చిందులు వేస్తూ బెదిరించాడు. నానా రభస సృష్టించాడు. హొటల్లో ఉన్న వారంతా ఈయన గారి హంగామాను చూసి ముక్కున వేలేసుకున్నారు హొటల్లో టీ తాగుతున్న హెచ్ఎంపై అప్పటికప్పుడు తనకు సంబంధించిన ఉపాధ్యాయుడి సర్వీస్ ధ్రువీకరణ పత్రం పై సంతకం చేయాలంటూ దబాయించడం, సంతకం చేయకపోతే నువ్వు ఎట్లా ఉద్యోగం చేస్తావో, భైంసాలో ఎట్లా ఉంటవో చూసుకుంటానని, తన 22 సంవత్సరాల సర్వీసులో నేను చెప్పిన ఏ విషయమైనా ఎవ్వరు కాదనలేదని నువ్వు నేను చెప్తే కాదంటావా అంటూ హెడ్మాస్టర్ పై దురుసుగా ప్రవర్తించాడు. హెచ్ఎం డిఇఓ క్లారిఫికేషన్ తీసుకొని సంతకం చేస్తానని చెప్తున్న వినిపించుకోని సదరు ఉపాధ్యాయ సంఘ నేత హెచ్ఎం వైపు వేలు చూపుతూ నీ సంగతి చెప్తానని బెదిరించిన తీరు ముమ్మాటికి క్షమార్హం కాదంటున్నారు. ఉన్నతాధికారులు





ఈయన గారి పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది .తక్షణం పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుకొంటున్నారు.

వివరాల్లోకెళ్తే... ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అంతర్ జిల్లా బదిలీలకు అవకాశం ఇచ్చిన విషయం మనకు తెలియంది కాదు. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా నుండి ఆదిలాబాద్ జిల్లాకు పరస్పర బదిలీ కోసం భైంసా పట్టణానికి చెందిన ఒక ఉపాధ్యాయుడు దరఖాస్తు చేసుకోవాలని తలంచాడు. దీనికోసం భైంసా పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఆ ఉపాధ్యాయుడు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలితో పరస్పర బదిలీ కోసం ఒప్పందం చేసుకున్నాడు. ఒప్పందం చేసుకున్న పిదప ఆ ఉపాధ్యాయుడు, డిడిఓ బాధ్యతల్లో ఉన్నటువంటి ప్రభుత్వ మదీనా కాలనీ ఉన్నత పాఠశాల హెచ్ఎం దగ్గరకు వెళ్లి అప్పటికే తన దగ్గర రాసి పెట్టుకున్న సర్వీస్ ధృవీకరణ పత్రంపై సంతకం చేయాలని కోరారు. ఆ ధ్రువీకరణ పత్రాన్ని చదివిన సదరు గజిటెడ్ హెచ్ఎం నిబంధనలకు భిన్నంగా ఉన్న సర్వీస్ ధృవీకరణ పత్రంపై తాను సంతకం చేయలేనని చెప్పాడు . అంతే కాకుండా డిఈఓతో క్లారిఫికేషన్ తీసుకున్న తర్వాతనే సంతకం పెడతానని చెప్పి పంపాడు .ఈ విషయాన్ని సదరు సంఘం నాయకుడి దగ్గరకు వెళ్లి ధ్రువీకరణ పత్రం పై సంతకం చేయడం లేదంటూ చెప్పుకున్నాడు ఆ ఉపాధ్యాయుడు. దీంతో ఆగ్రహం చెందిన ఆ ఉపాధ్యాయ సంఘ నేత భైంసా పట్టణంలో ఒక హొటల్లో హెడ్మాస్టర్ టీ తాగుతున్న విషయాన్ని తెలుసుకొని రాత్రి 11 గంటల సమయంలో ఆ హోటల్‌కు చేరుకొని హెడ్మాస్టర్ పై దురుసుగా ప్రవర్తించినట్లు తెలిసింది. వెంటనే ధ్రువీకరణ పత్రంపై సంతకం చేయాలని దబాయించినట్లు చెపుతున్నారు. సంతకం చేయనట్లయితే భైంసా పట్టణంలో నువ్వు ఎట్లా ఉంటావో చూసుకుంటానంటూ హుంకరించాడు. తాగిన మైకంలో ఉన్న సదరు ఉపాధ్యాయ సంఘ నేత ఒక దశలో ఆ హెడ్ మాస్టర్ పై వేలు చూపుతూ నీ సంగతి చెప్తానంటూ పై పైకి వెళుతూ కొట్టినంత పని చేశాడు .వెంటనే తమ సంఘ భవనానికి వచ్చి మాట్లాడాలని హుకుం జారీ చేసి వెళ్ళాడు. భయాందోళన గురైన హెడ్మాస్టర్ ఆ సంఘ భవనానికి వెళ్ళగా ఆయనపై మద్యం సేవించుకుంటూ దుర్భాషలాడటం మొదలుపెట్టాడు. దీంతో పరిస్థితులను గమనించి అక్కడి నుండి హెడ్మాస్టర్ వెళ్ళిపోయారు. భయాందోళనకు గురైన హెచ్ఎం ఆ రాత్రి ఒంటిగంట సమయం వరకు ఒక ఉపాధ్యాయుడి ఇంటిలో తలదాచుకున్నారు. అక్కడినుండి తానుండే అద్దె ఇంటికి చేరుకొని బిక్కుబిక్కుమంటూ ఆ రాత్రి వెళ్ళదీశారు. మరుసటి రోజు ఉదయాన్నే పాఠశాలకు సెలవు పెట్టి అక్కడ నుండి నిర్మల్ చేరుకొని విద్యాశాఖ అధికారికి క్లారిఫికేషన్ కోరుతూ దరఖాస్తు పెట్టుకున్నాడు.ఆ దరఖాస్తును పరిశీలించిన విద్యాశాఖ అధికారులు సర్వీస్ ధ్రువీకరణ పత్రం సరైన పద్ధతిలో లేదు కాబట్టి సంతకం పెట్టాల్సిన అవసరం లేదని క్లారిఫికేషన్ ఇచ్చింది.దీంతో హెడ్మాస్టర్ తిరిగి పాఠశాలకు వెళ్లిపోయారు. తనకు బెదిరించిన ఆ సంఘ నేత పై ,జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి, రాష్ట్ర విద్య సంచాలకులకు, ఆర్జేడి వరంగల్‌కు వినతి పత్రాలను సమర్పించారు. ఈ విషయమై తక్షణం ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి చర్యలను చేపట్టాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

---



## మెరుగైన సేవలందించాలి..

**భైంసా, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ప్రభుత్వ ఏరియాస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ సూచించారు. శుక్రవారం ఏరియాస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు వార్డులు పరిశీ లించి రోగులకు అందుతు న్న వసతులు గురించి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆస్పత్రిలో పని చేస్తున్న 32 మంది వైద్యులు బాధ్యతతో పని చేసి ఆస్పత్రికి మంచిపేరు తేవాలని సూ చించారు. సమస్యలుంటే తనకు తెలిపితే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఆస్పత్రికి వచ్చే రోగులను కొందరు వైద్యులు ప్రైవేట్ ఆస్పత్రులకు పంపిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇది సరికా దని పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృతమైతే వారిపై ఎలాంటి చర్యలకైనా వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఆస్పత్రిలో వాహనాల పార్కింగ్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## క్షయ రహిత సమాజానికి కృషి

**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

జిల్లాను క్షయ రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా క్షయ నియంత్రణాధికారి సుమలత అన్నారు. నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జైనథ్ మండలంలోని కాప్రి గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. క్షయపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పలువురి నుంచి రక్తంతో పాటు 22 తెమడ శాంపిల్స్ సేకరించి పరీక్షల కోసం టీబీ కార్యాలయానికి పంపించారు. అనంతరం ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా జైనథ్లోని మోడల్, కేజీబీవీలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. జైనథ్ పీహెచ్సీలో మొబైల్ వ్యాన్లో 60 మందికి చెస్ట్ ఎక్స్రే పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జైనథ్ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ నైనత, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతాగోందిలో అభిప్రాయ సేకరణ



**గుడిహత్నూర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణ నేపథ్యంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ శుక్రవారం మండలంలోని సీతాగోంది గ్రామంలో పర్యటించారు. పలు మహార్ కుటుంబ పెద్దలతో ముచ్చటించారు. ప్రధాన వృత్తి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, మండల ప్రత్యేకాధికారి సునీత, తహశీల్దార్ కవితారెడ్డి, ఎంపీడీవో అబ్దులై తదితరులు ఉన్నారు.

**పోటాపోటీ నినాదాలతో ఉద్రిక్తత...**

ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పుచప్పుళ్ల నడుమ చైర్మన్ను కలిసేందుకు పెద్ద ఎత్తున కలెక్టరేటు చేరుకున్నారు. ఆ సమయంలో ఏకసభ్య కమిషన్ చైర్మన్ బయటకు వెళ్తుండటంతో వారు నిరసన వ్యక్తం చేశారు. మాదిగలకు అన్యాయం చేస్తున్నారంటూ కార్యాలయంలోని ప్రధాన ద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. నినాదాలతో హోరెత్తించారు. ఈ క్రమంలో మాల కులస్తులు కూడా అధికసంఖ్యలో అక్కడికి చేరుకుని ప్రతిగా నినాదాలు చేశా రు. ఇలా మాల, మాదిగల అనుకూల నినాదాలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీన్ని గుర్తించిన పోలీసులు వెంటనే డీఎస్పీ జీవన్ రెడ్డికి సమాచారం అందించడంతో సాయుధ బలగాలతో ఆయన అక్కడికి చేరుకున్నారు. ఆందోళనకారులకు నచ్చజెప్పి శాంతింపజేశారు. దీంతో ఆందోళనకర పరిస్థితి సద్దుమణిగింది.

## ఆదినారాయణపై దాడితో సంబంధం లేదు

### బెల్లంపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సన్నిబాబు

**బెల్లంపల్లి, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

ఇటీవల అరిజిన్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కందిమల్ల ఆదినారాయణపై జరిగిన దాడి విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని బెల్లంపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సన్నిబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన చేశారు. రాజకీయంగా ఎదుగుతున్న తనను చూసి ఓర్వలేక కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులు కలిసి ఈ దాడి చేయించారని సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ దురుద్దేశం తోనే కొందరు కావాలని ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. దాడి చేసిన వారికి ఆదినారాయణకు మధ్య జరిగిన గొడవలే అందుకు కారణమన్నారు.

## రాష్ట్రంలోనే అత్యల్పం

- రెండు రోజులుగా మళ్లీ విపరీతంగా పెరిగిన చలితీవ్ర
- గజగజ వణుకుతున్న ఏజెన్సీ ప్రాంతాలు
- గిన్నెధర, సిర్పూర్(యూ)లో 6.5డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు



**ఆసిఫాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం ప్రభావంతో దాదాపు పదిరోజుల పాటు సాధారణ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లాలో ప్రతిరోజూ సగటు కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకు పైనే ఉన్నాయి. న్యూఇయర్ వేడుకల సమయంలోనూ చలి అంతగా లేదు. మళ్లీ రెండు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయాయి. రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు జిల్లాలో నమోదువుతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలు గజ గజ వణుకుతున్నాయి. ఉదయం 8 గంటల వరకు చలి గాలులు వీస్తున్నాయి. చలి గాలులకు ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రావడం లేదు. గిరిజన ప్రాం తాల్లోని ప్రజలు చలి మంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు. రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

**పడిపోయిన కనిష్ట ఉష్ణోగ్రతలు...**

జిల్లాలో రెండు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు పది డిగ్రీలలోపే ఉంటున్నాయి. మైదాన ప్రాంతాలతో పోలిస్తే ఏజెన్సీ మండలాల్లో చలి మరింత వణికిస్తోంది. గురువారం సిర్పూర్(యూ)లో 7.3, తిర్యాణి మండలం గిన్నెదరిలో 8.0 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైన విష యం తెలిసిందే. శుక్రవారం చలి మరింత పెరిగి గిన్నెధరిలో, సిర్పూర్ (యూ)లో కనిష్ట ఉష్ణోగ్రతలు 6.5 డిగ్రీల సెల్సియస్కు పడిపోయాయి. అలాగే తిర్యాణి మండల కేంద్రంలో 7.9, కెరమెరిలో 9.3, కెరమెరి మండలం ధనోరాలో 9.8, వాంకిడిలో 10.4, కాగజ్‌నగర్ 10.5, జంబు గాలో 10.6, రెబ్బెనలో 11.0, చింతలమానెపల్లిలో 11.6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవే వాతావరణ పరిస్థితులు కొనసాగితే రెండేళ్ల క్రితం జిల్లాలో రికార్డు స్థాయిలో నమోదైన 4.0 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతల కంటే అత్యల్పంగా రికార్డయ్యే అవకాశం ఉంది. వాతా వరణ మార్పులతో చిన్నారుల్లో జలుబు, న్యూమోనియా, వైరల్ జ్వరాలు విజృంభించే అవకాశం ఉంటుందని, అత్యవసరమైతే తప్పా వృద్ధులు, చిన్నారులు చలిలో తిరగొద్దని వైద్యులు సూచిస్తున్నారు. అస్తమా, ఎలర్జీలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వార్తలు

https: epaper.prabhathasamacharam.com

# ఎస్సీ వర్గీకరణపై వినతులు స్వీకరించిన ఏకసభ్య కమిషన్

■ దరఖాస్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.. ■ ఎస్సీ కమిషన్ సభ్యుడు షమీం అక్తర్







**ఆదిలాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా.షమీమ్ అక్తర్, అదనపు డైరెక్టర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవిలతో కలిసి కలెక్టరేట్‌లో బహిరంగ విచారణ ప్రారంభించి వినతులను స్వీకరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఎస్సీ కులానికి చెందిన ప్ర జాప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ కులా నికి చెందిన వివిధ వర్గాల వారి వినతులు స్వీకరించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తుల ను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఈ సంద ర్భంగా ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు ఏక సభ్య కమీషన్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామ లాదేవి సావిత్రి బాయి పూలే జయంతి, మహిళా ఉపాధ్యా యుల దినోత్సవం పురస్కరించుకొని సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సం దర్భంగా తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ మాజీ న్యాయ మూర్తి డా.షమీమ్ అక్తర్ మాట్లాడుతూ మహిళలు సావిత్రి బాయి పూలేను. ఆదర్శంగా తీసుకోవాలని సమాజంలో ఉన్న అస మాన తలను తొలిగెంచందుకు అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. అదిలాబాద్, నిర్మల్, ఆసి ఫాబాద్, మంచిర్యాల ఉమ్మడి జిల్లాల నుండి వెయ్యికి పైగా వినతులు సమర్పించారు. జిల్లా షెడ్యూల్‌కులాల అభివృద్ధి అధికారి సునీత, ఉమ్మడి జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఈడీ మనోహర్, నిర్మల్ శంకర్, మంచిర్యాల ప్రసాద్, ఆసిఫాబాద్ సజీవన్ పాల్గొన్నారు.

---

# జూడాల సమస్యలు పరిష్కరిస్తాం

- మెడికల్ కాలేజీని సందర్శించిన వైద్యవిద్య డైరెక్టర్
- ఆందోళన విరమించిన విద్యార్థులు



**ఆసిఫాబాద్, జనవరి 3 (ప్రభాత సమాచారం)** ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్‌కాలేజీ విద్యార్థులు శుక్రవారం రెండో రోజు కళాశాల ఎదుట ఆందోళన చేపట్టారు. ఉదయం తరగతులను బహిష్కరించి కాలేజీ ఎదుట బైఠాయించి నిరసనచేపట్టారు. ఈ సందర్భంగా కాలేజీని డైరెక్టర్‌ఆఫ్‌మెడికల్ ఎడ్యూకేషన్ (డీఎంఈ) డాక్టర్ ఎన్.వాణి సందర్శించారు. సిబ్బందితో మాట్లా డి పరిస్థితుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఆందోళన చేస్తు న్న చోటికి వెళ్లి సమస్యలు చర్చించేందుకు రావాలని కోరగా విద్యా ర్థులు నిరాకరించారు. సమస్యలు తెలుసుకోవడం కోసమే తాను వచ్చానని డైరెక్టర్ పేర్కొనడంతో విద్యార్థులు చర్చలకు వెళ్లారు. సుమారు రెండుగంటల పాటు విద్యా ర్థుల సమస్యలపై డైరెక్టర్ చర్చించారు. అనంతరం విద్యార్థులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా డీఎంఈ డాక్టర్ వాణి విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో నెలకొన్న పలు సమస్యలను తమదృష్టికి తీసుకువచ్చారన్నారు. ముఖ్యంగా బోధన సిబ్బంది నియామకాలు, శానిటేషన్ నిర్వహణ, హాస్టల్, రవాణా సౌకర్యం తదితర అంశాలను తమ దృష్టికి తీసుకు వచ్చారన్నారు. వాటిని త్వరగా పరి ష్కరించేం దుకు కృషి చేస్తామన్నారు. ఆసిఫాబాద్ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం కావడంతో ప్రొఫెసర్లు, బోధనసిబ్బంది ఇక్కడికి వచ్చేం దుకు ముందుకు రావడంలేదన్నారు. బోధన సిబ్బందిని ప్రభుత్వం నియమిస్తున్నదని ఇటీవల ఆరుగురు ప్రొఫె సర్లను నియమించగా వారు జాయిన్ కాలేదన్నారు. వెనుకబడిన జిల్లాల్లో బోధన సిబ్బంది నియామకాలపై ప్రభుత్వం ఒక పాలసీని తీసుకువచ్చేందుకు ఆలోచి స్తోందన్నారు. వెనుకబడిన జిల్లాలైన కుమరంభీం, భద్రాద్రీ కొత్త గూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా లలో బోధన సిబ్బందికి ప్రత్యేక అలవెన్సులు, ఇన్సెంటివ్‌లు ఇచ్చేం దుకు యోచిస్తోందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. కళాశాలలో శానిటేషన్ నిర్వహణలో కొంత జాప్యం ఏర్పడిందన్నారు. దానిని వెంటనే పరిష్కరించాలని ప్రిన్సిపాల్‌ను ఆదే శించామన్నారు. విద్యార్థులు బస్సు సౌకర్యం కల్పిం చాలని కోరారని త్వరలోనే ఆర్టీసీ అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. వసతి గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేస్తామన్నారు. సమీప జిల్లాలైన ఆదిలాబాద్, మంచిర్యాల నుంచి బోధన సిబ్బందితో తరగతులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. విద్యార్థుల ప్రయోగాల నిమిత్తం ఆదిలాబాద్ నుంచి రెండు డెడ్‌బాడీలను తెప్పిస్తామన్నారు. విద్యార్థుల సమస్యలను త్వరగా పరి ష్కరిస్తామని విద్యార్థులు విద్యపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.

---

# పడియోరుకు వేళాయే..

■ నాగోబా జాతర ప్రచార రథం షురూ..

■ సంప్రదాయ పూజలతో ప్రారంభం ■ మెస్రం వంశీయుల ప్రత్యేక పూజలు





**ఇంద్రవెల్లి, జనవరి 3 (ప్రభాత సమాచారం)** పుష్యమాస అమావాస్యను పురస్కరించుకొని ఈనెల 28న మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా ఆలయంలో నిర్వహించే మహాపూజ (జాతర)ను మెస్రం వంశీయులు ప్రారంభించనున్నారు. ఈ మేరకు గురువారం రాత్రి నెల వంకను చూసి మొక్కుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నాగోబా మురాడి వద్ద సంప్రదాయం ప్రకారం ఏర్పాటు చేసిన సమావేశంలో మెస్రం వంశీయులు కూర్చొని నాగోబా మహాపూజ, నాగోబా జాతర గురించి చర్చించారు. అనంతరం నాగోబా మహా పూజకు సంబంధించిన ప్రచార రథాన్ని పూజ చేసి ప్రారంభించారు. మెస్రం వంశీయులు సంప్రదాయ ప్రకారం ఊరి పొలిమేరలో నేలపై తంబాకు, బీడీ వేసి నాగోబాని మొక్కుకొని ప్రచార రథాన్ని సాగనంపారు. ఈ ప్రచార రథం ఏడు గ్రామాల్లో పర్యటించనుంది. కేశ్లాపూర్ నుండి ప్రారంభమై బయలు దేరిన ప్రచార రథం సిరికొండ మండలానికి చేరుకొని గుగ్గిల స్వామి ఇంటికి వెళ్లి మహా పూజకు కావలసిన కుండల తయారీకి ఆదేశాలు ఇస్తారు. 4న రాజంపేట గ్రామానికి వెళ్లి అక్కడే బస చేస్తారు. 5న గుడిహత్నూర్ మండలం సోయాంగుడకు, 6న ఇంద్రవెల్లి మండలం గిన్నెరకు, 8న ఉట్నూర్ మండలం సాలేవాడకు, 9న ఇంద్రవెల్లి మండలం వాడగావ్, 10న వాడగావ్ నుండి కేస్లా పూర్ గ్రామానికి చేరుకుంటారని తెలిపారు. కెస్లాపూర్‌లోని మెస్రం వంశీయుల పెద్ద వాడైన మడవి ఇంటి వద్ద ఆరోజు బస చేస్తారు. అక్కడ నుండి పురాతన ఆలయం చేరుకొని సాంప్రదాయకంగా ప్రత్యేక పూజలు నిర్వహించి నాగోబా జాతర మహా పూజకు కావలసిన పవిత్రమైన గంగాజలాన్ని సేకరించడానికి బయలుదేరనున్నారు. ఈ కార్యక్రమంలో మెస్రం వెంకట్ రావ్ పటేల్, కటోడ మెస్రం కోసు, ప్రధాన్ మెస్రం దాదారావ్, మెస్రం చిన్ను మెస్రం వంశీయులు, మెస్రం నాగ్‌నాథ్, మెస్రం తుకారాం, మెస్రం తిరుపతి ఉన్నారు.

---

# సీఎం కప్ బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించిన జిల్లా బాక్సర్



## మరో మూడు పతకాలు సాధించిన బాక్సర్లు

**కాగజ్‌నగర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన సీఎం కప్ బాక్సింగ్ పోటీలకు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ అసోషియేషన్, ముత్తు మెమోరియల్ బాక్సింగ్ క్లబ్ నుండి శిక్షణ పొందిన పలువురు బాక్సర్లు పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో బాక్సింగ్ సబ్ జూనియర్ 40-42 విభాగంలో జె. శ్రీశిత బంగారు పతకం సాధించింది. బాక్సింగ్ జూనియర్ విభాగం (46-48)లో జే. శ్రీకర్ కుమార్ సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే సబ్ జూనియర్ విభాగంలో (46-48) జే. హర్షిత బ్రాంజ్ మెడల్ సాధించినట్లు కొమురంభీం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వేముర్ల మధు తెలిపారు. కాగా ఈ ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన అక్కా చెల్లెలు, సోదరుడు కావడం విశేషం. బంగారు పథకంతో పాటు 20 వేల రూపాయలు, సిల్వర్ కు రూ. 15,000, బ్రాంజ్ పథకానికి రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా బాక్సర్లకు వారికి శిక్షణ ఇచ్చిన ముత్తు బాక్సింగ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, కొచ్ అయిన మాస్టర్ శేఖర్‌లను కొమురంభీం ఆసిఫాబాద్ పరిసర బాక్సింగ్ క్లబ్ అసోషియేషన్ చైర్మన్ శివ కుమార్ నాయర్, ముత్తు బాక్సింగ్ క్లబ్ ట్రెజరర్ రమాకాంత్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ కంబాల జయందర్, సీనియర్ బాక్సర్లు వినయ్, సాయి, వంశి, శివ, లక్ష్మి , సభ్యులు పీఈటి రాకేశ్ అభినందనలు తెలిపారు.

---

## మహిళలు సావిత్రిబాయి పూలేను

# ఆదర్శంగా తీసుకోవాలి

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఉట్నూర్, జనవరి 3 (ప్రభాత సమాచారం)** ఆనాడు భారతదేశ ప్రజలు స్త్రీల పట్ల చిన్న చూపు చూస్తున్న తరుణంలో సమాజాన్ని ధిక్కరించి చదువునే ఆయుధంగా మలుచుకొని మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఉట్నూర్ మండలంలోని కేబి కాంప్లెక్స్ లోని టీటీడబ్ల్యూఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్త్రీ హక్కుల కోసం, మహిళల అభివృద్ధి చదువుతోనే సాధ్యమవుతుందని, సొంతంగా పాఠశాలను నెలకొల్పి మహిళలకు ఉచిత విద్యను అందించడంలో సావిత్రిబాయి పూలే,మహాత్మ జ్యోతి బాపూలే ఎనలేని కృషి చేశారన్నారు. వారు చేసిన కృషిని గుర్తించి నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతిని 'మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా' జరుపుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తాను కష్టపడి చదివి ఎన్నో కష్టాలను ఎదురుకుంటూనే.. పేపర్ స్థాయి నుండి ఎమ్మెల్యేగా ఎదిగిన ప్రయాణాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



